క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ల పంపిణీ



చెక్‌లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.12.30 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహద పడుతుందన్నారు.

ప్రైవేటు పాఠశాల్లో ఉచిత విద్యకు దరఖాస్తులు

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని ప్రజలు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య కోసం చేర్పించేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు శివప్రసాద్, వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం వారు విద్యాశాఖ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత విద్యహక్కు చట్టం ప్రకారం 2024–25 సంవత్సరానికి గాను పేద వర్గాలకు చెందిన పిల్లలకు అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ మేరకు ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తులన ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



సచివాలయ భవనం ప్రారంభిస్తున్న ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి

పెండ్లిమర్రి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాతసంగటిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్ సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్‌రెడ్డి, పీఆర్ ఏఈ సుబ్బయ్య, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మిపతి, కిరణ్, వీఆర్వో దస్తగిరి పాల్గొన్నారు.

జనరిక్ ఔషధ మెడికల్ స్టోర్ ప్రారంభం



యర్రబల్లి సొసైటీలో జనరిక్ ఔషధ మెడికల్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఝాన్సీరాణి

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో యర్రబల్లి సొసైటీలో డీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణీ జనరిక్ ఔషధ మెడికల్ స్టోర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లా వ్యాప్తంగా 5 జనరిక్ ఔషధ మెడికల్ సెంటర్లు మంజూరయ్యాయని, అందులో భాగంగా పులివెందుల మండల పరిధిలోని యర్రబల్లి సొసైటీకి జన ఔషధ మెడికల్ స్టోర్ మంజూరైందన్నారు. ప్రజలకు అతి తక్కువ ధరలకే జనరిక్ ఔషధ మందులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రాజేంద్రకుమార్, సొసైటీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, డీఆర్ సురేష్‌కుమార్, డైరెక్టర్ వీరారెడ్డి, మేనేజర్లు రాజేంద్రకుమార్, దస్తగిరి, వైఎస్సార్‌సీపీ నాయకులు బలరామిరెడ్డి, అజ్జుగుట్టు భాస్కర్‌రెడ్డి, సీఈఓ గంగరాజు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్, ఎంపీపీ

పెద్దముడియం : పెద్దముడియంలో రూ.24 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి, ఎంపీపీ కె.కె.సుధ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం పంటలకు మద్దతు ధర, పంటల బీమా, రైతు భరోసా లాంటి అనేక పథకాలు తీసుకువచ్చి రైతులను ఆదుకుంటున్నాడని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా క్రిష్ణారెడ్డి, గ్యాస్ శివారెడ్డి, అంజిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆత్మీయం.. అనురాగం



అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పులివెందులలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరోజు పర్యటన సోమవారం బిజీబిజీగా సాగింది. ఆయన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులను ఆత్మీయంగా పలకరించారు. దారిపొడుగునా తన కోసం వేచిచూస్తున్న ప్రజలకు అనురాగం పంచారు. అభిమానులు ఉత్సాహంగా జై జగన్.. జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు.

– పులివెందుల



అభిమానుల ఆనంద హేల



డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లోని సుందరీకరణపై సీఎంకు వివరిస్తున్న అధికారులు



పులివెందులలో సీఎం క్యాంప్ ఆఫీస్ సిబ్బందితో..



ఆదిత్య బిర్లా గార్మెంట్స్‌లో సిబ్బందితో ఆత్మీయ పలకరింపు



ఆరోగ్యశ్రీ సిబ్బందితో మాట్లాడుతూ..

అన్ని రంగాల్లో చక్రాయపేట అభివృద్ధి



చక్రాయపేట తహసీల్దారు కార్యాలయం వద్ద శిలాఫలకం ఆవిష్కరణలో వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట : చక్రాయపేట మండలాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి చూపిన ఘనత వైఎస్ కుటుంబానిదేనని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. చక్రాయపేటలో రూ.6.75 కోట్లతో నూతనంగా నిర్మించిన తహసీల్దారు కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ఎస్సీ హాస్టల్ భవనాలను ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జెడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, స్థలదాత మునిరత్నంరెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్రాయపేట మండలంలో గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ఎంపీ అవినాష్‌రెడ్డితో కలసి రైతులకు సాగు నీరు అందించి వారి కళ్లలో ఆనందం చూడాలన్న ఆశయంతో సుమారు రూ.2 వేల కోట్లతో కాలేటి వాగు ప్రాజెక్టు పనులు చేపట్టారని చెప్పారు. త్వరలో ప్రాజెక్టు పూర్తయి అన్ని చెరువులకు నీటిని నింపి పంట పొలాలు పచ్చగా ఉండేలా చేస్తామని తెలిపారు. ఆస్పత్రులు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, రోడ్లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించి జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తే మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడమే కాకుండా, మరిన్ని సంక్షేమ పథకాలు ఇస్తారని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ హర్షాద్, ఎంపీటీసీ సభ్యురాలు లీలావతి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదరావు, యువనేత వైఎస్ రాహుల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వేదమూర్తి, గఫూర్, మండల యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డితోపాటు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పథకాల కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



చిన్నచెప్పలిలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

కమలాపురం : జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తనయ డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. సోమవారం మండల పరిధిలోని చిన్నచెప్పలి, చిన్నరెడ్డిపల్లె గ్రామాలలో సర్పంచ్ అనీస్ జాన్, ఎంపీపీ భారతిలతో కలసి ఆమె ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి తలుపు తట్టి గత ఐదేళ్లలో రాష్ట్రంలో జగనన్న, నియోజకవర్గంలో తన తండ్రి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, పుల్లారెడ్డి, బుజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి శ్రీదేవి

చెన్నూరు : కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వి.శశికళ అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మొదటి రోజున చెన్నూరు రైతు భరోసా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పంట దిగుబడి, ఆరోగ్య విషయాల దృష్ట్యా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగం అధికారి డాక్టర్ సాయి మహేశ్వరి, మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, అడిషనల్ డీపీఎం వసంతకుమారి, ఏపీఎం గంగాధర్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఎర్రసాని మోహన్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఆర్బీకే సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ మండల ఇన్‌చార్జి వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

చెన్నూరు : చెన్నూరు బాలికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.అనురాధ సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులు, జగనన్న విద్యా కానుక, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను ఆమె పరిశీలించారు. టోఫెల్ బోధన గురించి నాలుగో తరగతి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఈపీ కార్యక్రమం, అలాగే టీఎఆర్ఎల్, వాటి రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆమె విద్యార్థినులతో మమేకమై ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. సోషల్ వెల్ఫేర్ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేసి పిల్లల ప్రగతిపై సంతృప్తిని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగిరెడ్డి ఎంఈఓ– 2 సునీత, ఉపాధ్యాయులు, సీఆర్పీ గురయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆరోగ్య సురక్ష శిబిరం

కమలాపురం : కమలాపురం నగర పంచాయతీ 2వ సచివాలయం పరిధిలోని కోగటం రోడ్డులో ఉన్న జెడ్పీ బాలికల హైస్కూల్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–ఫేజ్2 శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ రాముడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచే స్పెషలిస్ట్ డాక్టర్లు శిబిరంలో అందుబాటులో ఉండి వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర ప్రారంభం



ప్రత్యేక అలంకరణలో గంగమ్మ తల్లి

చింతకొమ్మదిన్నె : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చింతకొమ్మదిన్నె గంగమ్మ జాతర సోమవారం (మొదటి రోజు మైల తిరునాల) వైభవంగా ప్రారంభమైంది. ప్రత్యేక పూలతో ఆలయ ఆవరణాన్ని అలంకరించడంతో భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఉదయాన్నే అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు, వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు దీరారు. వారి కోసం ఆలయ చైర్మన్ పీబీ విశ్వనాథ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి పి.సురేష్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నదానంతోపాటు మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. భక్తులు ప్రదర్శించిన కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. ఇందులో మొదటి బహుమతిగా రూ.60 వేలు, రెండవ బహుమతిగా రూ.50 వేలు, మూడవ బహుమతిగా రూ.40 వేలు, నాలుగవ బహుమతిగా రూ.30 వేలు, ఐదవ బహుమతిగా రూ.20 వేలు, ఆరవ బహుమతిగా రూ.10 వేలు, ఏడవ బహుమతిగా రూ.5 వేలను గెలుపొందిన ఎద్ల యజమానులకు కమిటీ సభ్యులు అందజేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చింతకొమ్మదిన్నె అప్‌గ్రేడ్ సీఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



యర్రగుంట్ల : వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కొండాపురం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో చేరుతున్న యనమలచింతల గ్రామస్తులు

యర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని సున్నపురాళ్లపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ తోడిమే వరలక్ష్మి, తోడిమే మనినాథ్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ లిగాందిన్నే శివారెడ్డిలతోపాటు 50 కుటుంబాలు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యే డాక్టరు ఎం.సుధీర్‌రెడ్డిల సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారందరికీ వారు వైఎస్సార్‌సీపీ కండవాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సర్పంచ్ తోడిమే మనినాథ్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శివారెడ్డి, మహానందిరెడ్డి, భూమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, దంతం అర్జున్, లింగారెడ్డి, శివశంకర్, రమేష్, సుందర్ రావు, రాజా, యేసు, దాసు తదితరులు ఉన్నారు.

గంగమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నిడుజివ్వి గ్రామంలోని గంగమ్మతల్లిని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి దర్శించుకున్నారు.

యనమలచింతలలో 20 కుటుంబాలు చేరిక

కొండాపురం : మండల పరిధిలోని యనమల చింతల గ్రామంలో ప్రకాశ్, మల్ల నాగార్జున, వంగనూరు నాగార్జునలతో పాటు 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతరాజారెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగేష్, సర్పంచ్ పెద్దయ్య, వేముడు, రవి, మండల యూత్ కన్వీనర్ లక్ష్మికాంత్‌రెడ్డి, కోడూరు శివన్న, ఉప మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కుమ్మెత నాగేశ్వర్‌రెడ్డి, చింత నవజ్యోత్‌రెడ్డి, శ్రీరంగనాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు శివారెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన జగన్‌కు తోడుగా నిలుద్దాం

- ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి
- వైఎస్ఆర్ చేయూత సంబరాలు

వల్లూరు : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా మేలు చేశారని, ఆయనకు మనందరం ఎల్లప్పుడూ తోడుగా, అండగా నిలుద్దామని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. వల్లూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం జరిగిన వైఎస్ఆర్ చేయూత సంబరాల్లో వారు మాట్లాడారు. గతంలో అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక అమలు చేయని టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. 14 సంవత్సరాలు సీఎంగా వుండి కూడా ప్రజలకు ఏమీ చేయని ఆయన జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పథకాల కన్నా మెరుగైన పథకాలను ఇస్తామని మరోసారి అబద్ధపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నాడని, వాటిని ప్రజలు నమ్మొద్దని కోరారు. మన భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం మనందరం మరోసారి జగన్ వెంట నడిచి ఆయనకు బాసటగా వుండాలని పేర్కొన్నారు. అనంతరం వైఎస్ఆర్ చేయూత మెగా చెక్కును మహిళలకు అందజేశారు. అనంతరం మహిళల ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జెడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, ఎంపీటీసీ రామ క్రిష్ణారెడ్డి, సర్పంచ్ రాజన్న, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ బాషా, ఎంపీడీవో విజయ భాస్కర్, తహసీల్దార్ అమర్‌నాథ్, ఏపీఎం శైలజ, డీటీ సుహాసిని, ఈవోపీఆర్డీ ప్రసాద్, పార్టీ నేతలు శివకుమార్‌రెడ్డి, రఘునాథ రెడ్డి, శంకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, బాలిరెడ్డి, శివరామిరెడ్డి, శశి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వల్లూరు : మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

జగనన్నకు మీరే అండ.. దండా

కమలాపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన జగనన్నకు మీరే అండా.. దండా.. అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఐకేపీ కార్యాలయం వద్ద నిర్వహించిన వైఎస్సార్ చేయూత సంబరాల్లో ఆయన లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న మహిళల అభ్యున్నతి కోసం వైఎస్సార్ ఆసరా, చేయూత, అమ్మ ఒడి, సున్నా వడ్డీ, ఇంటి స్థలాలు, పక్కా గృహాలు లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. గతంలో ఎన్నడూ లేనన్ని పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇంటి వద్దకే పాలన తెచ్చి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. అనంతరం సీఎం జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. జై జగనన్న అని నినదించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, వెలుగు ఏపీఎం అపర్ణ, ఎంపీడీఓ జ్యోతి, కమిషనర్ రాముడు, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి, ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, భారతి, చెన్నకేశవరెడ్డి, హిదాయత్, నిఖిల్‌రెడ్డి, ఇర్ఫాన్, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కమలాపురం : కార్యక్రమంలో పాల్గొన్న డ్వాక్రా మహిళలు

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వీఆర్‌యస్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏపీఎం భాగ్యమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత నాలుగవ విడత పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మంచి చేశానని చెప్పి ఓటు అడిగే ధైర్యం చంద్రబాబుకు లేదని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మంచి చేశాడు కాబట్టి అందుకే ఆయన మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి అని ధైర్యంగా అడుగుతున్నాడన్నారు. అనంతరం చేయూత పథకానికి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ శివాంజనేయరెడ్డి, జేఏసీ మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ పులి రామ్‌సింగ్, నాయకులు వీరభద్రారెడ్డి, సాంబశివారెడ్డి, ప్రతాప్ యాదవ్, వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్ రెడ్డి, పుల్లారెడ్డి, చెంద్రాయుడు, రవి, వెలుగు సీసీలు ప్రసాద్, ఉత్తయ్య, కార్యాలయ సిబ్బంది, వీఓఏలు, చేయూత లబ్ధిదారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.